## క్లుప్తంగా

### పీఆర్టీయూ టీఎస్ మండల కార్యవర్గం ఎన్నిక



కొట్టూరు దేవిదాస్ ఎం రాజశేఖర్

మోపాల్: పీఆర్టీయూ టీఎస్ మండల కార్యవర్గాన్ని గురువారం మోపాల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధానకార్యదర్శి గంగోనె కిషన్, రాష్ట్ర నాయకుడు వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. నూతన అధ్యక్షుడిగా కొట్టూరు దేవిదాస్, ప్రధానకార్యదర్శిగా ఎం రాజశేఖర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా నీరజ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి గంగోనె కిషన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ టీఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. సీపీఎస్ అంతం పీఆర్టీయూ పంతమని, ఓపీఎస్‌ను పునరుద్ధరించే వరకు ఉద్యమిస్తామన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నియామకం


లింగాల గంగాధర్

డిచ్‌పల్లి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్తగా పెట్టిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టీఆర్‌పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డిచ్‌పల్లి మండలం సుద్దపల్లికి చెందిన లింగాల గంగాధర్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా లింగాల గంగాధర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతానికి చెందిన తనకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన తీన్మార్ మల్లన్నకు ధన్యవాదాలు తెలిపారు. బీసీలు తమ హక్కులను కాపాడుకోవాలని, అత్యధిక జనాభా కలిగిన బీసీలకు రాజ్యాధికారం రావాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. టీఆర్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గంగాధర్ నియామకంపై సుద్దపల్లి గ్రామస్తులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు.

### పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరించాలి



నిజామాబాద్ నాగారం: పెండింగ్ మెడికల్ బిల్లుల సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. మెడికల్ బోర్డు సమావేశాలు సక్రమంగా జరగటం లేదని దీంతో పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారని అధ్యక్షుడు రామ్మోహన్‌రావు అన్నారు. నాయకులు ఈవీఎల్ నారాయణ, శిర్ప హనుమాన్లు, పురుషోత్తం, సత్యనారాయణ, మధుసూదన్ ఉన్నారు.

### డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలి

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం డిగ్రీ కళాశాల కమిటీ పీడీఎస్‌యూ అధ్యక్షురాలు వైష్ణవి మాట్లాడుతూ.. కళాశాలలో విద్యార్థులకు కనీస వసతులు లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి స్పందించి డిగ్రీ కళాశాలకు సొంత భవన నిర్మాణానికి కృషి చేయాలన్నారు. నాయకులు దీపిక, సుష్మ, మానస, జ్యోతి పాల్గొన్నారు.

### బీజేపీ చరిత్రను వక్రీకరిస్తోంది



నిజామాబాద్ సిటీ: కమ్యూనిస్టుల త్యాగాలతోనే తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించా రు. పోరాటయోధుల చరిత్రను, బీజేపీ వక్రీకరించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. నాయకులు సబ్బని లత, బి.అరుణ, కె.సమ్మయ్య, చేతన్ కుమా ర్, వడ్ల సాయికృష్ణ, గంగామణి, ప్రసాద్, రాజశేఖర్, రాధా, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

### విద్యార్థినికి అభినందన



నిజామాబాద్ సిటీ: పీజీ నీట్ పరీక్షలో జాతీయ స్థాయిలో 558 ర్యాంకు సాధించి మెడిసిన్ పూర్తి చేసిన నలంద పాఠశాల విద్యార్థిని డాక్టర్ దీక్షను పాఠశాల యాజమాన్యం సభ్యులు గురువారం అభినందనలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో అట్లూరి మురళీకృష్ణ, ప్రకాశం, ఇంగు శ్రీనివాస్, నేహా, శ్రీనివాస్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- జీజీ కళాశాలలో ముగిసిన హైదరాబాద్ విమోచన దినోత్సవాలు


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ సిటీ: నిజాం నిరంకుశ పాలనలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన వారి త్యాగాలు మరువలేనివని, వారు చూపిన బాటలో పయనిద్దామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గురువారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన హైదరాబాద్ విమోచన దినోత్సవం ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు పోరాడిన రామ్‌జీగోండు, కుమ్రంభీమ్, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి, భాగ్యరెడ్డి వర్మ, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు వంటి వారి త్యాగాలు చరిత్ర మరవదన్నారు. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కార్యక్రమంలో పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ పి.రామ్‌మోహన్ రెడ్డి, పీఆర్వో దండు స్వామి, రామస్వామి, సీబీసీ ఏపీఏ రషీద్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రపంచ దేశాలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయి**

సుభాష్‌నగర్: ప్రపంచ దేశాలు మన ప్రధాని నరేంద్ర మోదీ బలమైన నాయకత్వాన్ని కోరుకుంటున్నాయని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షంలో భాగంగా బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవిరోడ్ చౌరస్తా నుంచి పాత గంజ్ కమాన్ వరకు ఎమ్మెల్యే స్వయంగా రోడ్లను శుభ్రం చేసి, చెత్తను ట్రాక్టర్‌లో వేశారు. అనంతరం మహిళామోర్చా ఆధ్వర్యంలో అక్షరధామ్ పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, స్వామి యాదవ్, బంటు రాము, తారక్ వేణు, నారాయణ యాదవ్, హరీశ్‌రెడ్డి, సాయివర్ధన్, మండలాల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక భరోసా**

సుభాష్‌నగర్: అనారోగ్యంతో మెరుగైన వైద్యం చేయించుకోలేని వారికి సీఎంఆర్‌ఎఫ్ ఎంతో సహాయపడుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 110 మంది బాధితులకు మంజూరైన రూ.22,29,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యవంతమైన మహిళలను తీర్చిదిద్దే లక్ష్యంతో స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ కార్పొరేటర్లు, మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్ ప్రాణాంతకం కాదు

- హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యుడు గణేశ్ జైశెత్వార్


మాట్లాడుతున్న డాక్టర్ గణేశ్ జైశెత్వార్

నిజామాబాద్ నాగారం: రక్త క్యాన్సర్ ప్రాణాంతకమైనది కాదని, అత్యాధునిక వైద్య విధానంతో నయం చేయవచ్చని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యుడు గణేశ్ జైశెత్వార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ మాసం రక్త క్యాన్సర్ దినోత్సవంగా జరుపబడుతుందని అన్నారు. రక్త క్యాన్సర్ వైద్యానికి అభివృద్ధి చెందిన దేశాల్లో రూ.10 కోట్ల వరకు ఖర్చు అవుతుందని, ఇక్కడ మాత్రం రూ.20 లక్షల్లో వైద్యం పూర్తవుతుందన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రతాప్, సోమేశ్వర్, రామారావు అనే పిల్లలు బ్లడ్‌క్యాన్సర్‌కు గురి కావడంతో హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం కోలుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన యశోద ఆస్పత్రి వారు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బ్రాంచ్‌లో సైతం అనేక అత్యాధునిక వైద్య సేవలు అందుతున్నట్లు తెలిపారు. సమావేశంలో యశోద ఆస్పత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వెదురు దినోత్సవం


కేతయ్య స్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నిజామాబాద్ నాగారం: ప్రపంచ వెదురు దినోత్సవ సందర్భంగా గురువారం వినాయక్‌నగర్‌లోని విగ్రహాల పార్కులో ఉన్న మహేంద్రుల ఆరాధ్య దైవం కేతయ్య స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేతి వృత్తిదారులైన మహేంద్రులకు ఎన్నో సమస్యలు ఉన్నాయని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. హరితహారంలో వెదురుని ప్రోత్సహించాలని, ప్రతి నియోజకవర్గంలో మహేంద్రు లకు ఐదెకరాల భూమి కేటాయించి దానిలో వెదురు పంటను పండించాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు బుస్స ఆంజనేయులు, దర్శ నం దేవేందర్, కొయ్యాడ శంకర్, విజయ్, బగ్గలి అ జయ్, కొట్టూరు చంద్రకాంత్, శ్రీలత, జయ, రుక్మి ణి, బాలన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులను గౌరవించాలి

నిజామాబాద్ రూరల్: సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగులను మానవతా దృక్పథంతో గౌరవించాలని, అన్ని రంగాల్లో దివ్యాంగులు రాణించాలని జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారిణి రసూల్ బీ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఉపాధ్యాయ, జాతీయ ఇంజినీర్స్ దినోత్సవాలను పురస్కరించుకొని గురువారం ఉత్తమ దివ్యాంగ ఉపాధ్యాయులు, ఇంజినీర్లను ఘనంగా సన్మానించారు. దివ్యాంగులు సమస్యలను సమష్టిగా ఎదుర్కోవాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సేవ్‌లా, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ రాజు, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా ఇన్‌చార్జి కృష్ణారెడ్డి, బసవయ్య, జయసాగర్, దత్తు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు


పులాంగ్ పరిసరాలను శుభ్రం చేస్తున్న సిబ్బంది

నిజామాబాద్ సిటీ: నగరంలోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను మున్సిపల్ అధికారులు గురువారం చేపట్టారు. వినాయక్ నగర్, పులాంగ్‌వాగు, వంద ఫీట్ల రోడ్డు వద్ద ఉన్న వాగు పరిసరాల్లోని చెత్తను మున్సిపల్లి సిబ్బందితో తొలగింపు పనులు చేపట్టినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకుల సునీల్ తెలిపారు. బతుకమ్మ ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో పులాంగ్ పరిసరాలను శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ ఆదేశించారు. అలాగే పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్, గ్రౌండ్‌లో పెరిగిన పిచ్చి మొక్కలను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా తొలగించి గ్రౌండ్‌ను శుభ్రం చేశారు.

**బోర్గాం(పి)లో..**

మోపాల్: నగరంలోని బోర్గాం(పి) జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కళాకారులు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్, హెచ్‌ఎం శంకర్, కళాకారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అమ్మనగర్ సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్ సిటీ: నగరంలోని అమ్మనగర్ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. కాలనీలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వీధిలైట్లు లేక అంధకారంగా మారిందని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు గుంతలమయంగా మారాయని, మరమ్మతులు చేపట్టాలని, పిచ్చి మొక్కలు తొలగించేలా పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించాలని కోరారు. విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు. కాలనీ వాసులు రెంజర్ల నరేశ్, మాడవేడి వినోద్ కుమార్, మధుసూదన్, ఎండల ఎర్రన్న, రమేశ్, శ్రీనివాస్, బాలకృష్ణ, సుమన్ తదితరులు ఉన్నారు.

### ఎన్నికల నిర్వహణపై అవగాహన



ధర్పల్లి: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు గురువారం మాక్ పోలింగ్ (నమూనా ఎలక్షన్)ను నిర్వహించారు. 6 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఎన్నికల్లో పోటీదారులుగా, ఓటర్లుగా, ఎన్నికల సిబ్బందిగా, పోలీసులుగా విధులు నిర్వహించి అలరించారు. విద్యార్థులకు ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పాఠశాలకు టీవీ, ప్రింటర్ వితరణ



నిజామాబాద్ నాగారం: నగరంలోని దుబ్బ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గురువారం జోస్ ఆలుక్కాస్ షోరూం వారు ప్రింటర్, టీవీని విరాళంగా అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న డిజిటల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా టీవీ, ప్రింటర్‌ను విరాళంగా అందించినట్లు నిజామాబాద్ బ్రాంచ్ మేనేజర్ ధనేశ్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ ధాండే లక్ష్మి, ఆర్‌పీఎస్ గౌడ్, కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్, కేశవ్‌కుమార్, మంజుల, ఎలిజబెత్, సంతోష్‌రాణి, లావణ్య, మోహన్‌రెడ్డి, జితిన్, నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తి చాటాలి

రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి


పడకల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి: క్రీడాకారులు గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తి చాటాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తూ యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారన్నారు. అనంతరం నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌లో విజేతలుగా నిలిచిన వివిధ పాఠశాల క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అలాగే జక్రాన్‌పల్లిలో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయారెడ్డి, డీఈవో అశోక్, తహసీల్దార్ కిరణ్మయి, క్రీడల కన్వీనర్ హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి, పీఈటీ శ్రీనివాస్, డీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, నాయకులు చిన్న సాయారెడ్డి, పురుషోత్తంరెడ్డి, విఠల్, శ్రీధర్, అంకం రాజేందర్, వీడీసీ సభ్యులు రాజేశ్వర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, నాగేశ్, ప్రణీత్, శివ, అనిల్, ఉద్యోగ అసోసియేషన్ సభ్యులు అంకం నరేశ్, గంట సుధాకర్, పిల్లి రవీందర్, జాన్‌పల్లి పోశన్న, బండారి మోహన్, ఆయా పాఠశాలల పీడీలు, పీఈటీలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

### పడకల్ చెరువు అలుగు పరిశీలన


అలుగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

పడకల్ పెద్ద చెరువు అలుగును ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరిశీలించారు. అలుగుకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు గ్రామస్తులు విన్నవించారు. దీంతో చెరువు అలుగును సందర్శించారు. ఈ విషయంలో ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని తెలిపారు. చెరువు కట్ట గతంలో తెగిపోయినందున బలోపేతమయ్యే వరకు వేచి ఉండాలని సూచించారు. చెరువు కట్టతో పాటు శ్మశాన వాటిక వద్ద వంతెన నిర్మాణం, పాఠశాలలో నాలుగు అదనపు గదులు నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యం


బాడ్సిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్న స్వామి యాదవ్, నాయకులు

మోపాల్: మహాత్మాగాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, స్వచ్ఛభారత్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మాదాసు స్వామి యాదవ్ అన్నారు. దేశవ్యాప్తంగా సేవ పక్షంలో భాగంగా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మండలంలోని బాడ్సి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. దేశమంతట పారిశుద్ధ్యాన్ని ప్రోత్సహించడమే ప్రధాని సంకల్పమన్నారు. దేశాన్ని విశ్వగురువుగా చేయడమే లక్ష్యంగా సంకల్పం బూనిన ఆయన కులాలు, మతాలకు అతీతంగా ప్రజలందరికీ ఆయన బాసటగా నిలుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నల్ల శశాంక్‌రెడ్డి, నాయకులు గంగాధర్ యాదవ్, సురేశ్, కిషన్, గంగాధర్, మహేందర్, సతీశ్, నర్సయ్య, రాములు, హెచ్‌ఎం సాయిలు, రాజేందర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చరిత్రను భావితరాలకు అందించడం కోసమే..


సమావేశంలో మాట్లాడుతున్న మల్లం వీరేంద్ర

సుభాష్‌నగర్: అతి పురాతన, మహోన్నతమైన చరిత్ర కలిగిన ఇందూరు జిల్లా చరిత్రను పూర్తి ఆధారాలతో భవిష్యత్‌తరాలకు అందించడం కోసమే ఇందూరు జిల్లా చరిత్ర, సంస్కృతి అనే పేరుతో పుస్తకాన్ని రూపొందిస్తున్నట్లు ఇతిహాస సంకలన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వీరేంద్ర తెలిపారు. సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన వ్యాసకర్తలు, జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. చరిత్రను రాయకపోవడం వల్ల భవిష్యత్ తరాలు అగమ్య గోచర స్థితిలోకి వెళ్లిపోతాయన్నారు. అందుకే చరిత్రను తప్పనిసరిగా రాయాలని అన్నారు. సరస్వతీ నది అస్తిత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన సంస్థ ఇతిహాస సంకలన సమితి అని పేర్కొన్నారు. విశిష్ట అతిథి ప్రముఖ చరిత్ర పరిశోధకుడు జై కిషన్ మాట్లాడుతూ.. ఇనుము, ఉక్కు ఖనిజాలకు పెట్టింది పేరుగా ఇందూరు ప్రాంతం నిలుస్తుందన్నారు. ఇతిహాస సంకలన సమితి జిల్లా అధ్యక్షుడు కల్వకోట నరేశ్ కుమార్ మాట్లాడుతూ.. కేవలం చరిత్ర పరిశోధకులు మాత్రమే కాకుండా అధ్యయనం చేసి ఆధారాలతో సహా గ్రామ చరిత్ర దగ్గర నుంచి జిల్లాలోని ఏ విషయాన్ని అయినా సరే రాయాలనుకునే వారికి ఇతిహాస సంకలన సమితి ఈ పుస్తక రచనలో ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యాధ్యక్షుడు మోహన్ దాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు శైలి బెల్లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్, జిల్లా కార్యదర్శి మర్రిపల్లి భూపతి, కోశాధికారి బుచ్చ సాయిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, వ్యాసకర్తలు, చరిత్ర పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్ నూతన టెక్నాలజీతో 200 ఆపరేషన్లు



నిజామాబాద్‌నాగారం: రోబోటిక్ నూతన టెక్నాలజీతో 200 ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేసినట్లు నోవా లైఫ్ ఆస్పత్రి వైద్యులు నవీన్‌మాలు దీపమాలు తెలిపారు. ఆస్పత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 200 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి కావడంతో సంబంధిత రోగులతో సంబురాలు చేపట్టారు. ఆస్పత్రిలో అనేక నూతన వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కీళ్ల మార్పిడి, జనరల్ శస్త్ర చికిత్సలు, స్త్రీ వైద్య నిపుణులు, నెఫ్రాలజీ విభాగంలో అత్యంత సేవలు అందించడంలో వైద్యుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. సమావేశంలో వైద్యులు, బాధితులు పాల్గొన్నారు.

### హిందీ భాషపై అవగాహన

నిజామాబాద్ సిటీ: హిందీ జాతీయ, రాజభాష అనే హద్దులనుదాటి అంతర్జాతీయ భాషగా అవతరించిందని హిందీ అసోసియేట్ ప్రొఫెసర్ వాసాల వరప్రసాద్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని నిశిత డిగ్రీ కళాశాలలో హిందీ పక్షోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. డిజిటల్ మాధ్యమాల్లో హిందీ భాష స్థితి, అవకాశాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఓఎం షేక్, లత, మేఘ, ప్రొఫెసర్ సాయిలు, డాక్టర్ స్వప్న, డాక్టర్ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సీసీ డ్రెయినేజీ పనుల్లో నాణ్యత పాటించాలి

నిజామాబాద్ సిటీ: నగరంలోని 46వ డివిజన్ పోచమ్మగల్లిలో నిర్మిస్తున్న సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టడం లేదని కాలనీ వాసులు గురువారం ఆందోళన చేపట్టారు. అనంతరం పనులను నిలిపివేశారు. డ్రెయినేజీలను కుదించి కడుతున్నారని, దీంతో మురుగు సాఫీగా సాగదని వాపోయారు. సమస్యను మున్సిపల్ ఏఈ దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదన్నారు. మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని కాలనీ వాసులు తెలిపారు.

## సంక్షిప్తం

**సహకార సంఘాలతో రైతులకు లబ్ధి**

నిజామాబాద్ రూరల్: సహకార సంఘాలతో రైతులకు లబ్ధి చేకూరుతుందని మాధవనగర్ సహకార సంఘం చైర్మన్ దాసరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మాధవ్ నగర్ సహకార సంఘ పరిధిలో మహాజనసభ నిర్వహించారు. సంఘం కార్యదర్శి వంశీకృష్ణ జమ, ఖర్చుల వివరాలను రైతులకు చదివి వినిపించారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

**సంఘం అభివృద్ధికి సహకరించాలి**

నిజామాబాద్ సిటీ: పద్మశాలి సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరుతూ జిల్లా సంఘం నాయకులు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయనను సన్మానించారు. నాయకులు దాసరి నర్సింలు, మైసల నారాయణ, వి.నాగరాజు, కె.వెంకటి, బాబురావు ఉన్నారు.

**వాటర్ ప్యూరిఫయర్ అందజేత**

మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.30వేల విలువైన వాటర్ ప్యూరిఫయర్, రూ.25వేల విలువైన టీ షర్ట్‌ను గల్ఫ్ సోదరుల సహకారంతో గ్రామస్తులు గురువారం అందజేశారు. అనంతరం గ్రామస్తులను హెచ్‌ఎం వనిత సన్మానించారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ రాజారెడ్డి, వైస్ చైర్మన్ కోర్వ పెద్ద సాయిలు, నాయకులు దివాకర్ హుస్సేన్, బూస పవన్, మహిపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**వేతనాలు చెల్లించాలి**

మోపాల్: జీపీ కారోబార్లు, పారిశుద్ధ్య కార్మికులకు రెండు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని, లేకుంటే పనులు మానేస్తామని కారోబార్లు, ఎంపీడబ్ల్యూ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో రాములు నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కారోబార్లు, కార్మికులు శ్రీనివాస్, మహిపాల్, సావిత్రి, అజయ్, శ్రీనివాస్, నందు తదితరులు పాల్గొన్నారు.

**కల్చరల్ డైరెక్టర్‌ను కలిసిన ఘనపురం**

నిజామాబాద్ రూరల్: తెలంగాణరాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడిగా నియమితులైన ప్రముఖ కవి ఏనుగు నరసింహారెడ్డిని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ హైదరాబాద్‌లో గురువారం కలిశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

**సైబర్ నేరాలపై అవగాహన**

మోపాల్: మండలంలోని న్యాల్‌కల్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్‌పై మహిళలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై నాగభూషణం మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులు బ్యాంకుల పేరుతో ఓటీపీలు అడిగితే చెప్పవద్దని సూచించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి మల్లేశ్, ఐకేపీ సీసీ, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

**ఏఎంసీ చైర్మన్‌కు వినతి**

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని శ్రద్ధానంద్‌గంజ్ సమీపంలో ఆటోస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆటో యూనియన్ నాయకులు ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. మార్కెట్‌లోని ఖాళీ స్థలంలో ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు మల్లికార్జున్, ఇమ్రాన్, హైమద్, అక్లక్, మల్లేశ్, మోహన్, ప్రసాద్ ఉన్నారు.